
పెన్ పవర్
ప్రకాశం



# మట్టి మాఫియాకు అండదండ అధికారులే


భారీగా ఇరిగేషన్ డిఈకు
ముడుపులు చెల్లించిన మట్టి మాఫియా
మట్టి తవ్వకం ఉదయం.. సాయంత్రం
పర్మిషన్ ఇస్తామని అధికారులు
నిస్సిగ్గుగా తెలపటం గమనార్హం
ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తూ
అధికారులు మట్టి మాఫియా కు సహకారం
అధికారులే డబ్బు కోసం మట్టి తింటున్న వైనం
సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య





**కందుకూరు పెన్ పవర్, జూన్ 9**

కొండికందుకూరు గ్రామ చెరువులో పంచాయతీ అనుమతులు లేకుండా పట్టపగలే మట్టి మాఫియా చెలరేగి పోతోంది. అదే గ్రామంలో గంగ కుంట లో తవ్వకాలు జరుపబోగా గ్రామస్తులు, సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అడ్డుకున్నారు. మళ్ళీ సోమవారం చెరువులో డి ఈ స్థాయి అధికారి అండ దండలతో మట్టి తవ్వుతున్నారు. ఇదేంటని స్థానికులు సర్పంచ్ బ్రహ్మయ్య అడుగగా ఎవరికి పోవాల్సినవి వారికి పంపాం. ఇంక ఎవ్వరూ అడ్డుకుంటారో చూస్తాం అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారు. సర్పంచ్ ఈ విషయాన్ని డి ఈ తో సంప్రదించేందుకు కార్యాలయం వద్దకు వెళ్లి ఫోన్లో సంప్రదించగా చూద్దాం పర్మిషన్ కాపీ ఉంది నేను ఆఫీసు పనిమీద వేరే కాంప్ లో ఉన్నాను అంటూ నీళ్లు నములు తున్నాడని సర్పంచ్ తెలిపారు. పర్మిషన్ ఉంటే నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులు అక్కడ ఉండి తప్పని సరిగా మార్కింగ్ ఇవ్వాలి.పరిమితికి మించి (లోతు) తవ్వకాలు జరుపకుండా చర్యలు తీసుకోవాలి. ఏ కారణం చేత మట్టి తవ్వకం జరుపుతున్నారో లిఖిత పూర్వకంగా పర్మిషన్ లో పొందు పరచాలి. ఆ కాపీ ని పంచాయితీ కార్యాలయం నకు పంపించాలి. ఆతరువాత తవ్వకాలు జరపాలి. కానీ ఇక్కడ విరుద్ధంగా అధికారులే అడ్డం ఉండి. పంచాయతీకి రావలసిన సంపదను మాఫియాకు మద్దతుగా ఉంటూ దోచిపెట్టడం దుర్మార్గంగా అని సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య మండి పడ్డారు.ఈ క్రమం లో అధికారులకు భారీ గా ముడుపులు అందించినట్లు మట్టి మాఫియా బహిరంగంగా చెప్పడం ప్రజలలో చర్చనీయాంసమైంది.




## పెన్ పవర్ కథనాలకు స్పందన

# ఉపాధి సిబ్బందికి వార్నింగ్.!

**పెన్ పవర్, కంభం జూన్ 9**

గ్రామస్థాయిలో 'ఉపాధి' పనులు జరిగే సిబ్బందికి అధికారులు వార్నింగ్ హెచ్చరికలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో మేట్లు సూపర్ వైజర్లదే పెత్తనం గా భావించి అత్యంత గోప్యంగా ఉపాధి కూలీల వద్ద అందిన కాడికి పైసలు వసూలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో లక్షలు పోగు చేశారు. ఇటీవల పెన్ పవర్ పత్రికలో ' ఉష్ గప్ చుప్.! అలాగే బాస్.. మన పని మనదే! అను ప్రత్యేక కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే .దీంతో అధికారులు ఉపాధి పనులు జరిగే పలు గ్రామాలను సందర్శించడం జరిగింది. కూలీల వద్ద పైసలు వసూలు చేస్తే ఉద్యోగాలు ఊడగొట్టి ఇంటికి పంపిస్తామని అధికారులు గట్టి వార్నింగ్ ఇచ్చారు. కంభం మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి పనులు నిరంతరంగా జరుగుతున్నాయి. తాము పాత పద్ధతిలోనే ఉన్నామని సిబ్బంది మేట్లు సూపర్వైజర్ లు అంతా భావించారు. రెండు మూడు గ్రామాలలో అందిన కాడికి పైసలు కూలీల వద్ద వసూలు చేశారు .ఎంపీడీవో వీరభద్రా చారి ఏపీ ఓ జీవరత్నం నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉపాధి సిబ్బందికి వార్నింగ్ ఇవ్వడమే కాక కూలీల వద్ద పైసలు వసూలు చేస్తే ఇంటికే పరిమితం అవుతారని సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశామని ఏపీవో స్పష్టం చేశారు. కొంతకాలంగా ఉపాధిలో కష్టం ఒకరిది ఫలితం ఒకరిది. వసూల్ రాజాలకు హెచ్చరికలు పోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు . ఎక్కడైనా పైసలు వసూలు చేస్తే ఎంపీడీవోకు గాని ఏపీవోకు గాని




కూలీలు నిర్భయంగా తెలుపవచ్చని హెచ్చరికలు జారీ చేయడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. కూలీలు సైతం అధికారులు చెప్పారని నిజముగా భావించి నమ్మి అనేకమంది మోసపోవడం జరిగింది. వసూలు చేసిన సొమ్మును తిరిగి కూలీలకే అప్ప చెప్పాలని హెచ్చరికలు జారీ చేశారు. కాగా ఎంత కాలం నుండి నడుస్తుంది ఈ వ్యవహారం. ఇప్పటికైనా ఫుల్ స్టాప్ పడుతుందా లేదా. బాస్ చెప్పిన మాట వినకుంటే మన పరిస్థితి ఏమిటని మదన పడుతున్నారు. అవకాశం కొద్ది బాగానే చేతివటం ప్రదర్శించారు. ఎంత వసూలు చేశామన్నది ముఖ్యం కాదు ఎంత వెనకేసుకున్నామన్నది ముఖ్యమని భావించి ముందుకు సాగుతున్న సిబ్బందికి నిత్యం తనిఖీలతో అధికారులు వెంబేలెత్తిస్తున్నారు.






గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ కూలీలతో మాట్లాడుతూ వారికి అండదండలుగా అధికారులు నిలవడం కూలీలు సైతం ఆనందపడుతున్నారు. ఇప్పటికైనా సిబ్బంది వసూల్ రాజాలను ఏరిపారేయాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేస్తున్నారు .ఎక్కడైనా పొరపాట్లను సహించేది లేదని వసూల్ రాజా అనే మాట వినపడకూడదని ఎంపీడీవో వీరభద్రా చారి ఏపీవో జీవరత్నం తేల్చి చెప్పారు.

కూలీల వద్ద పైసలు వసూలు చేస్తే ఉద్యోగాలు ఉష్.?

మేట్లు సూపర్ వైజర్ జర జాగ్రత్త.!

పెన్ పవర్ కథనాలతో కదిలిన ఎంపీడీవో ఏపీవో.

ఉపాధి పనులు జరిగే పలు గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు.

కూలీల వద్ద వసూలు చేసిన సొమ్మును వారికి ఇవ్వాల్సిందే ఏపీవో.

గోప్యంగా జరుగుతున్న పైసల్ వసూల్ ఫుల్ స్టాప్ పెట్టాల్సిందే.

వసూల్ రాజాలను గుర్తించాం వారి భరతం పడతాం.

గీత దాటితే వేటు తప్పదు ఎంపీడీవో వీరభద్రా చారి ఏపీఓ జీవరత్నం.

# యోగాతో నిత్య ఆరోగ్యమస్తు - జిల్లా కలెక్టర్

**- కలెక్టరేట్ వద్ద నుండి మినీ స్టేడియం వరకు ర్యాలీ**

**- యోగ ర్యాలీ ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు - దామచర్ల జనార్దన్ రావు, బిఎన్. విజయకుమార్**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 09**

జిల్లాలోని అన్నీ వర్గాల ప్రజలను యోగాంధ్ర క్యాంపెయిన్లో భాగంచేసే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ఈ రోజు యోగ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన యోగ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు బిఎన్. విజయకుమార్, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ లతో కలసి జెండా ఊపి ప్రారంభించి యోగ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ యోగ ర్యాలీ ఒంగోలు కలెక్టరేట్ వద్ద నుండి మినీ స్టేడియం వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలోని అన్నీ వర్గాల ప్రజలను యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంచేసే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సంవత్సరం జూన్ 21న వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొనుచున్న నేపథ్యంలో సుమారు 5 లక్షల మందితో వైజాగ్ లో యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గత నెల 21వ తేదీ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. క్యాంపెయిన్ లో భాగంగా ఈ రోజు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగ ర్యాలీలు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 20వ తేదీన సుమారు 10 వేల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులతో యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంత చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. యోగాసనాల ద్వారా ప్రతినిత్యం ఆరోగ్యంగా కొత్త ఉత్తేజంతో ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చన్నారు. ప్రతిరోజూ తమ దినచర్యలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ, యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా రోజుకొక కార్యక్రమంలో జిల్లాలో యోగ అవగాహన కార్యక్రమాలను జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సంవత్సరం జూన్ 21న వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొనుచున్నారని, ఈ యోగ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొనుచున్నారన్నారు. ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ, యోగాసనాలతో ఒక్క శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యమూ సొంతమవుతుందని పేర్కొన్నారు. యోగా ప్రాధాన్యతను, ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు ప్రతి గ్రామం, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ మాట్లాడుతూ, యోగ పై ప్రజల్లో అవగాహన కల్పించడం, యోగ ప్రాధాన్యతను, అవసరాన్ని తెలియచేయడంలో భాగంగా జిల్లా లోని పర్యాటక ప్రదేశాల్లో, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుచున్నదన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, హెల్తీ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా సోమవారం ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో, మండల కేంద్రంలో జిల్లా కేంద్రంలో యోగ ర్యాలీ లు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. యోగా ఆరోగ్యానికి మంచిదవు తుందని, యోగా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. ఈ యోగ ర్యాలీ లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, డిపిఓ వెంకట నాయుడు, మెప్మా పిడి శ్రీహరి, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస రావు, ఆయుష్ శాఖ ఆర్డిడి పద్మజాతి, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, యోగ సాధకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## రాచర్ల గ్రామ పంచాయతీ సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 9**

రాచర్ల గ్రామంలో నూతనంగా నలభై మూడు లక్షల అరవై లక్షల వేల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. మొదటగా పూజా కార్యక్రమంలో పాల్గొని శిలాఫలకాన్ని ప్రారంభించిన అనంతరం, సచివాలయ భవనాన్ని సందర్శించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వ ఆదేశానుసారం సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సగినాల రాయలమ్మ, ఎంపీపీ షేక్ ఖాసీం బీ, ఎంపీడీఓ వెంకట రామిరెడ్డి, తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దప్పిలి కాశిరెడ్డి, , స్థానిక తెలుగుదేశం నాయకులు, మండల నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్నేహహస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ జూన్ 9**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం అలాగే వారంలో మరో రోజు కూడా గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, పేద ప్రజలకు మావంతు సేవ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శంకర్, స్నేహహస్తం సభ్యులు గౌస్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రతిభ అవార్డులు అందుకున్న రాచర్ల స్పందన విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 9**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇచ్చే ప్రతిభ అవార్డులలో రాచర్ల మండలం తరపున స్పందన హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, జి.వి.లయ, కంచర్ల ధరణి , షేక్.ఆరీఫ్ లు (ముగ్గురు) కలెక్టర్ తమీమ్ అన్సారియ , ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ చేతులమీదుగా ప్రతిష్టాత్మక "షైనింగ్ స్టార్" అవార్డులను అందుకున్నారు. పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించినందున ఈ అవార్డ్ కు ఎంపిక అయిన వీరు, సోమవారం నాడు ఒంగోలులో జరిగిన ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డ్ అందుకున్నారు. షైనింగ్ స్టార్ అవార్డు అందుకుని, తల్లితండ్రులకు , విద్యాసంస్థకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థినీ విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల.సుధీర్ కుమార్ రెడ్డి అభినందించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

### ఆదివారం రాత్రి మహా విష్ణువు అలంకారంలో స్వామి వారి కి గరుడ సేవ

### ఆకట్టుకున్న కోలాటం -రాత్రి పది గంటలకు లంకా దహన కార్యక్రమం







**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 9**

రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో స్వయంభూ గా వెలసిన శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తి శ్రీ విశ్వా వసు నామ సంవత్సర జేష్ఠ శుద్ధ ఏకాదశి లు శుక్రవారం నుండి అంగరంగ వైభవంగా మొదలైయ్యాయి. ఈ ఉత్సవాలు 11 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి వారికి పాంచ రాత్ర ఆగమ శాస్త్ర పంచాహ్నిక రీతిలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్వామి వారికి ఉదయం గ్రామోత్సవం ధ్వజారోహణ తో మొదలయ్యాయి. అనంతరం అదే రోజు శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి కళ్యాణోత్సవం ను కమణీయంగా నిర్వహించారు. రాత్రి కి స్వామి వారు కొణతాల తో గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం నాడు నిత్య హోమము బలి హరణ ము తదితర కార్యక్రమాలు నిర్వహించగా రాత్రికి హనుమంత సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాత్రి శ్రీ వారు మోహిని అలంకారం లో గ్రామోత్సవం లో భక్తుల కు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు భక్తుల ను ఆకట్టుకున్నాయి. రాత్రికి మహా విష్ణువు అలంకారం లో స్వామి వారి కి గరుడ సేవ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి కి స్వామి వారి సమక్షంలో లంకా దహన కార్యక్రమాన్ని వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం స్వామి వారి గ్రామోత్సవం మధ్యాహ్నం అల రాజు రాయబారం ,పలనాటి వారి కోడి పందెం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయ యుద్ధం భక్త చింతామణి ,పౌరాణిక నాటకాలు భక్తుల ను ఆకర్షించాయి. రాత్రికి స్వామి వారిని గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్లు బండ లాగుడు పోటీల ను గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోకరెడ్డి ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు కందనూరి హరిష్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వారి కైంకర్యాల ను నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలు 11 వ తేదీ అవ బృంద స్నానం, చక్ర తీర్థం ,వసంతోత్సవం తో ముగియనున్నాయి.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 9**

రాచర్ల మండలం, యడవల్లి గ్రామంలో 24 ఏళ్ళ తర్వాత అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలను ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా అశోక్ రెడ్డి తలకు తలపాగా చుట్టి ఛర్నాకొలచేత ధరించి సాంప్రదాయంగా బండ పై నిల్చుని ఎద్దుల బండలాగుడు పోటీలను ఔత్సాహిక ,ప్రోత్సాహకుల కేరింతల మధ్య బండలాగుడు ఎడ్లను ఎదిరించి పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ యడవల్లి గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించటం, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవటం, ఈ కార్యక్రమంలో తాను పాలు పంచుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. చెన్నకేశవుడు మహిమాన్వితుడని కాకుండ స్వయంబువుగా వెలసి బుక్కరాయల ఏలుబడిలో దిన డినప్రవర్ధమానంగా వేగిండుతున్న స్వామియని పేర్కొన్నారు. 24 సంవత్సరాలతరువాత స్వామి తిరిగి బ్రహోత్సవాలను స్వామి జరిపించు కుంటున్నారని ఇదే స్వామి మహిమకు తార్కాణం అన్నారు. యడవల్లి వాసులందారు ఒక్క త్రా తిపైకి వచ్చి భరహోత్సవాలు జరపటం హర్షణీయమన్నారు. బ్రహోత్సవాల సందర్భంగా సాంప్రదాయంగా ఎడ్లు బండలాగుడు పోటీలను నిర్వహించటం హర్షణీయమన్నారు. కాకుండా వివిధ సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయటం ప్రశంశనీయం అన్నారు. ప్రధానంగా మన ఒంగోలు జాతి గిత్తలను మనంకాపాడుకోవాలన్నారు. ఎడ్ల బండలాగుడు పోటీలు ఉత్సహా భరితంగాసాగుతున్నాయి . కామిటీ ఈపోటీలకు పెద్దఎత్తున నగదు బహుమతులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భవనం పుల్లారెడ్డి, భవనం శ్రీధర్ రెడ్డి, లక్ష్మి నారాయణ, యన్నం చిన్న వెంకటేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, మైలగాని సుబ్బయ్య, మొర్రి వెంకటేశ్వర్లు, కంబాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

### మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి స్పష్టం




**పొదిలి, పెన్ పవర్, జూన్ 9**

యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం అన్ని విధాలా సాధ్యపడుతుందని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి చెప్పారు యోగాంధ్ర లో భాగంగా సోమవారం నాడు పొదిలిలో యోగాంధ్ర ప్రదర్శన జరిగింది ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానసిక ఒత్తిళ్లకు గురి కాకుండా ఉండేందుకు యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం యోగాను విద్యార్థి స్థాయి నుంచే అలవాటు చేసుకునే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్ళ నుండి బయటపడేందుకు యోగ ఎంతగానో తోడ్పడుతుందని కమిషనర్ నారాయణరెడ్డి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, ఏఎన్ఎం విజయ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరి కుంట్ల అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల తెలుగుదేశం అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు ముల్లా కుద్దూస్, దేశం మైనారిటీ నాయకులు షేక్ రసూల్ మహమ్మద్, వెంకటేశ్వర్లు మండల దేశం పార్టీ ఎస్సీ విభాగపు నాయకులు జ్యోతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును కలసిన గునుపూడి భాస్కర్



**పొదిలి, పెన్ పవర్, జూన్ 9**

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రోజా రాణిని సోమవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ కలిశారు ఈ సందర్భంగా భాస్కర్ పాఠశాల హెడ్మాస్టర్ రోజా రాణిని మాట్లాడి పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను తెలియజేశారు అలాగే హెడ్మాస్టర్ రోజా రాణిని శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గునుపూడి భాస్కర్ తో పాటు మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు కూడా పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి పాలనలో విద్యాభివృద్ధికి కృషి

**రూ. కోటి 51 లక్షల 60 రూపాయలతో నిర్మించనున్న జూనియర్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 9**

ఎన్డీయే కూటమి పాలనలో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాచర్ల గ్రామంలోని కస్తూరిబా పాఠశాల ప్రాంగణంలో రూ, 1,51,60, 000 లతో నూతనంగా నిర్మించనున్న అప్గ్రేడ్ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భూమి పూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సగినాల రాయలమ్మ, ఎంపీపీ షేక్ ఖాసీం బీ, ఎంపీడీఓ వెంకట రామిరెడ్డి, తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దప్పిలి కాశిరెడ్డి, స్థానిక తెలుగుదేశం నాయకులు, మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించాలన్నా ఆల్ఫానే..!

**విద్యార్థుల చూపు ఆల్ఫా వైపు -డైరెక్టర్ మాలకొండా రెడ్డి. ప్రిన్సిపాల్ రితీష్ టి నాయర్.**

**టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించిన ఘనత -క్రమశిక్షణకు మారుపేరు ఆల్ఫా**

**టెన్త్ మంచి ఫలితాలు రావడంతో విద్యార్థుల చూపు ఆల్ఫా వైపే.**







**పెన్ పవర్, కంభం జూన్ 9**

చరిత్ర సృష్టించాలన్నా.. ఎక్కడ చూసినా ఆల్ఫా పేరే వినిపిస్తుంది. పదవ తరగతిలో మంచి ర్యాంకులు సాధించి మంచి గుర్తింపు పొందింది. ఆల్ఫా పాఠశాల అంటేనే క్రమశిక్షణకు మారుపేరు. ఈనెల 12 నుండి పాఠశాల పునః ప్రారంభం కావడంతో విద్యార్థులు ఆల్ఫా వైపు పరుగులు పెడుతున్నారు. అక్కడ చదివితే టెన్త్ లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తున్నారు .రాష్ట్రస్థాయిలో 600కు 596 మార్కులు సాధించిన ఎస్ వి సాయిరాం తేజేశ్వర్ పాఠశాలకే గర్వంగా నిలిచాడు. అలాగే 600కు 595 మార్కులు సాధించిన వారు ఏ హరిణి 595 సిహెచ్ వెంకటలక్ష్మి సౌజన్య 5 95 గురు నాగ భవ్య శ్రీ 5 95 పి వీర పూర్విక 5 94 షేక్ మోహి శీన 5 94 కె సూర్యనారాయణ రెడ్డి 593 కె చందన 5 92 లక్ష్మీ కీర్తన 5 91 ఈ భవ్య శ్రీ 5 91 వెంకట కార్తీక్ 5 91 ఏం మనోజ్ 5 90 ఎస్డి సుమయ్య 590. ఎంతోమంది విద్యార్థులు మంచి మార్పులు సాధించి ఆల్ఫా పాఠశాలకే గర్వకారణంగా నిలిచారు. పదవ తరగతిలో ప్రత్యేక తరగతులతో మంచి ఫలితాలతో దూసుకుపోతున్న ఈ పాఠశాలలో సీటు దొరకాలన్న అదృష్టంగా భావిస్తున్నారు. ఇటీవల టెన్త్ పరీక్ష ఫలితాలలో ప్రథమ స్థానాలలో నిలిచి పాఠశాలకే గర్వకారణంగా నిలిచారు. విద్యార్థులకు చక్కటి బోధన అందించడమే తమ ప్రధాన ఉద్దేశం అని పాఠశాల ప్రిన్సిపాల్ రితిష్ టి నాయర్ స్పష్టం చేశారు. అత్యంత ప్రతిభ చాటి రికార్డు స్థాయిలో మంచి ఫలితాలు సాధించడం గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. మొదటి నుండి మంచి ఫలితాలు సాధించిన ఆల్ఫా మంచి గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ప్రతి క్లాసులో మంచి విద్యా బోధన చేసే నిపుణులైన అధ్యాపకులు ఉన్నారని పేర్కొన్నారు. మొదటినుండి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యా బోధన చేయడం జరిగిందని ప్రత్యేక క్లాసులు నిర్వహించడం జరిగిందని క్రమశిక్షణకే మారుపేరుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు .పాఠశాలలో క్రమశిక్షణ ముఖ్యమని అప్పుడే విద్యార్థులలో మార్పు వస్తుందన్నారు .ప్రతి విద్యార్థి చదువు యొక్క గొప్పతనాన్ని గుర్తించడం జరుగుతుందని వారి మనోభావాలు దెబ్బ తినకుండా చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులు వచ్చే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తల్లిదండ్రులకు వారి పిల్లలు మంచి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. తమ పాఠశాలలో చేరగోరే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మాలకొండ రెడ్డి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించడం జరిగింది. తల్లిదండ్రులు కూడా గమనించాలని కోరారు. క్రమశిక్షణ గల విద్యను అందించడం ఆల్ఫా కే సాధ్యమని విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

## తహశీల్దార్‌కు టిడిపి నాయకులు ఘన సన్మానం



**అర్థవీడు, పెన్ పవర్ , జూన్ 9**

మండల కేంద్రమైన అర్ధవీడు రెగ్యులర్ తహశీల్దార్ గా నియమితులైన నాగార్జున రెడ్డిని మండల తెలుగు దేశం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో చూపిన నిజాయితీ, పరిపాలనా నిష్టకు గుర్తింపుగా టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొని శాలువాతో సత్కరించారు. ప్రజల సమస్యలపై చురుకుగా స్పందిస్తున్న తహశీల్దార్ సేవలను ప్రశంసిస్తూ, మంచి పరిపాలనకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు.

## ఊసా కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 9**

సిపిఎం పార్టీ నాయకులు ఊసా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సోమవారం పరామర్శించారు. ఊసా వెంకటేశ్వర్లు కుమారుడు హర్ష వర్ధన్ గత గురువారం రాత్రి మృతి చెందిన విషయం విధితమే. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ డి హనీఫ్, రమేష్ లు సోమవారం ఊసా వెంకటేశ్వర్లు రాజ్యలక్ష్మి దంపతులను పరామర్శించారు. ఊసా కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ మండల నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, బక్క జేసురత్నం, గుర్రం లక్ష్మయ్య, తులసిరావు, ఓబుల్ రెడ్డి, టిడిపి ఆనికాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు యడవల్లి నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# మోస పోయాం న్యాయం చేయండి

## - పోలీస్ గ్రీవెన్స్‌కు 71 ఫిర్యాదులు





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 09**

సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఒంగోలు పేర్నమిట్ట కు చెందిన ఒక వ్యక్తి.. మరో ఇద్దరు వ్యక్తులతో కలసి రూ.5,50,000/- డబ్బులు తీసుకొని ఫేక్ ఆఫర్ లెటర్ ను మెయిల్ కు పంపి మోసం చేసినట్లు పొదిలి గ్రామానికి చెందిన ఒక బాధితుడు సోమవారం పోలీసు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం కార్యక్రమం (మీ కోసం) నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 71 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని పోలీసు అధికారులు భరోసా కల్పించారు. ఫిర్యాదుల్లో కొన్ని.. తన ఇంటిని తనఖా పెట్టి ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వారి దగ్గర నుండి రూ.4,00,000/- లోను తీసుకుని క్రమం తప్ప కుండా ప్రతి నెల ఈఎంఐ రూ.11,500/- ఆ ఫైనాన్స్ కంపెనీ కి సంబంధించిన వ్యక్తికి చెల్లిస్తున్నట్లు మరియు ఆ వ్యక్తి కంపెనీలో జాబ్ మానేసిన తర్వాత కూడా తమ వద్ద నుండి డబ్బులు తీసుకుని ఫైనాన్స్ వారికి చెల్లించకుండా మోసం చేశారని మర్రిపూడి మండలానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, సిసియస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్సీ ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డీటీసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలి

## సీపీఐ మండల కార్యదర్శి గురునాథం

**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 9**

రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గురునాథం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డిప్యూటీ తాసిల్దార్ కె కిరణ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురునాధం మాట్లాడుతూ రైతులకు, భూమిలేని కౌలు రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడిసాయం అందించాలన్నారు.90 శాతం సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్నిరకాల పంటల విత్తనాలు అందించాలన్నారు. ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి 5లక్షల వరకు పంట రుణాలు అందించాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం 2 లక్షల వరకు ఎటువంటి హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు ఇవ్వాలన్నారు. కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలన్నారు. దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న ప్రాజెక్టులు, రిజర్వాయర్లు. ప్రధాన కాలువలు, పంట కాల్వల మరమ్మతులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు. వరి తదితర పంటలకు ప్రక్క రాష్ట్రాలవలే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా క్వింటాకు 500 బోనస్ చెల్లించాలన్నారు. సామాయల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడాన్ని కేంద్ర ప్రభుత్వం పునః సమీక్షించాలి. ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40శాతం జి.యస్.టి.ని. రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నీలబోయిన శ్రీను,నారాయణ,రైతులు పాల్గొన్నారు.



## పొదిలిలో అట్టహాసంగా యోగాంధ్ర ప్రదర్శన




**పొదిలి, పెన్ పవర్, జూన్ 9**

పొదిలిలో సోమవారం నాడు యోగేంద్ర ర్యాలీ జరిగింది తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాటూరి వెంకట నారాయణ ప్రతాప్ మాట్లాడుతూ యోగా వల్ల మానసిక, శారీరక సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ యోగాను విధిగా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి గౌస్ భాష, షేక్ రహిమాన్, ఎస్ మహబూబ్ బాషా తో పాటు రెండవ సచివాలయం కు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ ర్యాలీలో పాల్గొన్న పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 9**

రాచర్ల మండలం ఎడవల్లి గ్రామంలో మాజీ సైనికులు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే పిడతల రామ్ భూపాల్ రెడ్డి తనయుడు వైకాపా నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి భారత్ మాతాకీ జై అని మాజీ సైనికులు నినాదాలు చేశారు. మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు నివాళులు అర్పిస్తున్నామని పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డులు అందుకున్న సిద్ధార్థ విద్యార్థులు



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 9**

ప్రకాశం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రతిభ అవార్డు ప్రదానోత్సవంలో సిద్ధార్థ విద్యాలయానికి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభావంతులుగా నిలిచారు. విద్యా రంగంలో విశిష్టంగా రాణించిన విద్యార్థులకు కలెక్టర్ తమీమ్ అన్సారీయ స్వయంగా ప్రశంసిస్తూ అవార్డులు అందజేశారు.పుల్లల చెరువు మండలం మటుకుల సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు మంచి మార్కులతో మరియు ప్రతిభతో జిల్లాలోనే విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇది మా బోధనా సిబ్బంది కృషికి, విద్యార్థుల పట్టుదలకూ ఫలితం అని తెలిపారు. విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయ యాత్రకు ఇదే మరో మైలురాయి అవుతుందని అన్నారు.

## వీఆర్వోల చేత తహశీల్దార్‌కు ఘన సన్మానం

**అర్థవీడు, పెన్ పవర్ , జూన్ 9**

మండల కేంద్రమైన అర్ధవీడు తహశీల్దార్ నాగార్జున రెడ్డి రెగ్యులర్ తహశీల్దార్ గా అర్ధవీడు మండలానికి నియమించడంతో విఆర్ ఓలు తహశీల్దార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో తహశీల్దార్ నిజాయితీ గా వ్యవహరిస్తున్నారని విఆర్ ఓలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు ప్రసాద్ , విఆర్ ఓ సంఘం అధ్యక్షుడు వీరయ్య , సంఘం ప్రతినిధులు పాల్గొని, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వృత్తిపరమైన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.



# పి డీ సి సి బ్యాంక్ చైర్మన్ గా డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ప్రమాణ స్వీకారం

## - బ్యాంక్‌ను వృద్ధిలోకి తీసుకు రావాలి - ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్








**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 09**

ప్రకాశంజిల్లా కేంద్ర సహకార (పీడీసీసీ) బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా జరిగినది. ఒంగోలులోని బ్యాంకు కార్యాలయ సమావేశపు హాలులో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పీడీసీసీ బ్యాంకు చైర్మన్ గా సీతారామయ్యతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జనార్ధన్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణకు, మంచి మనసుకు మారుపేరుగా నిలిచిన కామేపల్లి సీతారామయ్య పిడిసిసి బ్యాంకు చైర్మెన్ గా బ్యాంకుకు పూర్వ వైభవం తీసుకువస్తారని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎంతో నమ్మకంతో పనిచేశారని తెలిపారు. ఒకవైపు హాస్పిటల్ చూసుకుంటూ మరోవైపు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. హాస్పిటల్ కు పేదలు వస్తే వారికి అతి తక్కువ ఫీజుతో వైద్యం అందించారని తెలిపారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి కొత్తపట్నం మండలంలో తెలుగుదేశం పార్టీకి మైనస్ వచ్చేదని, అలాంటి చోట గత ఎన్నికల్లో తనకు మంచి మెజార్టీ తీసుకువచ్చారని కొనియాడారు. ప్రస్తుతం పిడిసిసి బ్యాంక్ చైర్మన్ పదవి సీతారామయ్యకు ఒక పరీక్ష లాంటిదని, కచ్చితంగా మంచి అభివృద్ధిలోకి తీసుకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. బ్యాంక్ కార్యకలాపాల్లో ఎలాంటి రాజకీయ ఒత్తిడి ఉండదని దామచర్ల జనార్దన్ రావు భరోసా ఇచ్చారు. సలహా కావాలని అడిగితే తప్పితే తమ నుండి ఎలాంటి జోక్యం ఉండదని స్పష్టం చేశారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు పిడిసిసి బ్యాంక్ ఎక్కువగా రుణాలు ఇచ్చేదని, గత కొంతకాలంగా బ్యాంకు ఇబ్బందుల్లో ఉందన్నారు. రైతులకు తిరిగి మంచి సాయం చేసే విధంగా డాక్టర్ సీతారామయ్య అభివృద్ధిలోకి తీసుకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ లైవ్ స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ డాక్టర్ సీతారామయ్య తెలుగుదేశం పార్టీ కోసం ఎన్నికల్లో పడిన కష్టాన్ని తాను ప్రత్యక్షంగా చూసినట్లు చెప్పారు. డాక్టర్ సీతారామయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ బ్యాంకులంటే లోన్లు గుర్తుకొస్తాయని, అలాంటి బ్యాంకులను అభివృద్ధిలోకి తీసుకురావాలంటే రికవరీలు చాలా ముఖ్యమన్నారు. కొన్ని బ్యాంకులు వందల కోట్ల రూపాయలు రుణాలు విరివిగా ఇస్తాయని, రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో మెలికలు పెడుతూ ఉంటాయని తెలిపారు. పిడిసిసి బ్యాంకు చైర్మెన్ డాక్టర్ సీతారామయ్య రైతులకు విరివిగా రుణాలు అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆలూరు ప్రభాకరరావు, తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు, డా. కామేపల్లి సీతారామయ్య మిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని నూతన ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యాన్ను రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పలువురు నాయకులు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 9**

చంద్రశేఖరపురం మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వెంకట రెడ్డి కుమారుడు విద్యాన్ను రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల నాయకులు, బంధుమిత్రులు , అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు బోయళ్ళ నారాయణరెడ్డి, నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, బొబ్బూరి రమేష్ , మన్నేపల్లి శ్రీనివాసులు, జిల్లా షిప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, శ్రీరామ శ్రీనివాసులు , ఐఓసీ పెట్రోల్ బంక్ అధినేత పోకల మాలకొండయ్య, శ్యామ్, హనుమంత్, చీపుశ్రీను,దాసరి మల్లికార్జున, రేనాటి వెంకటేశ్వర్లు, మాదినేని శ్రీను, ఇండ్ల లక్ష్మణ్, ఇండ్ల శ్రీను, బి టి రెడ్డి, గ్రంధి హేమ సుందరం, పట్నం తిరుపతయ్య, పోకల మాలాద్రి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాలగుల్ల మల్లికార్జున రెడ్డి వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, జయ రెడ్డి తదితర మండల నాయకులు పాల్గొని విద్యాన్స్ రెడ్డిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## 9 మంది అరెస్టు



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 9**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై ఎస్ఐ ఎల్. సంపత్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది అరుణ్ కుమార్, వీరాంజనేయులు, నాగరాజు, శివనాగరాజులతో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 9 మంది జూదగాళ్లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.10,150/- నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను కనిపెట్టి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినట్లయితే 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్సై తెలిపారు.

# యోగాపై అవగాహన ర్యాలీ

**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 9**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి కొనకనమిట్ల సచివాలయం పరిధిలో సోమవారం యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.గ్రామ సచివాలయం ముందు ప్రారంభమైన ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ ఈశ్వరమ్మ,తహసీల్దార్ సురేష్ పాల్గొన్నారు.యోగా ప్రాముఖ్యత ను తెలియజేస్తూ నినాదాలు హర్షధ్వానాలతో మారుమోగాయి. ఆరోగ్యాన్ని ప్రసాదించే యోగా పై సందేశాలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి.ఈ సందర్భంగా ఎంపిడిఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ యోగా శారీరకంగా కాదు మానసిక స్థితిగతుల పరంగా కూడా మన జీవితాల్లో మార్పు తీసుకురాగల సాధన అని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ యోగాసనాలు చేయడాన్ని అలవర్చుకోవాలి అని సూచించారు.అనంతరం తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ ఇప్పటి తరం వేగవంతమైన జీవనశైలిలో యోగా ఒక శాంతియుత మార్గమని దీనివల్ల మన ఆరోగ్యం మెరుగుపడటమే కాక మనస్సు నిశ్చలంగా ఉంటుంది అని తెలియజేశారు.ర్యాలీ అనంతరం గ్రామ సచివాలయం వద్ద యోగా ప్రదర్శన,అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీదేవి,పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు,గ్రామ సచివాలయం సిబ్బంది, ఆశావర్కర్లు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎన్డీయే కూటమి పాలనలో గిద్దలూరు నియోజకవర్గంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి

## అర్ధవీడులో కోటి యాభై తొమ్మిది లక్షలతో అప్గ్రేడ్ జూనియర్ కళాశాల. నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**అర్థవీడు, పెన్ పవర్ , జూన్ 9**

అర్ధవీడు మండల కేంద్రంలోని కస్తూరి బా పాఠశాల ప్రాంగణంలో రూ. 1, 59,00000-00 అక్షరాల ఒక కోటి యాభై తొమ్మిది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న అప్గ్రేడ్ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం పాల్గొని పూజ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు, గ్రామ నాయకులు మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో అభివృద్ధి అన్నీ రంగాల్లో పరుగు పెడుతుందని, విద్యారంగంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ నరసయ్య, తహశీల్దార్ నాగార్జున రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, మరియు మండల అధికారులు, పాఠశాల సిబ్బంది, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

# వెన్నెముక విరిగిన మౌలాలికి సేఫ్టీ డ్రైవర్ అధ్యక్షుడు వైఎస్ఆర్సిపి టీయూసీ నాయకులు. షేక్ షేక్షావలి నుంచి సాయహస్తం

## 5000 రూపాయలు ఆర్థిక సహాయం






**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 9**

పట్టణంలోని సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం అర్ధవీడు మండలం గన్నేపల్లి గ్రామానికి చెందిన మౌలాలి అనే యువకుడికి మూడు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ తిరగబడటంతో వెన్నెముక విరిగిపోయింది. ఆర్థికంగా వెనుకబడి చికిత్స ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న మౌలాలి కుటుంబానికి అండగా నిలిచాడు దోర్నాల సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు, వైఎస్సార్సీపీ టీయూసీ నాయకుడు షేక్షావలి. ఈ బాధాకర పరిస్థితిని తెలుసుకున్న షేక్షావలి రూ.5,000 నగదు సాయంతో పాటు, అవసరమైనంతకాలం నిత్యవసర వంటసామాగ్రిని అందిస్తానని హామీ ఇచ్చారు. పైగా, తన ఒక్కరిదే కాదు, మరికొంతమంది సహాయంతో కూడా మౌలాలికి అండగా ఉంటానని మాటిచ్చారు. “తనకు నచ్చినంత కాదు మౌలాలికి అవసరమైనంత సాయం చేస్తాను” అని చెప్పిన షేక్షావలి మానవతా మనసు అందరినీ ఆకట్టుకుంటోంది. మౌలాలి అమ్మమ్మ కంట కన్నీరు పెట్టుకుంటూ “ఇలాంటి మంచివాళ్లు ఇక్కడ ఉండటం మా అదృష్టం” అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటన గన్నేపల్లి గ్రామంలో మానవీయతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాల అభివృద్ధికి చర్యలు

**– విజన్ డాక్యుమెంట్ల రూపకల్పనకు కృషి – వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు వెల్లడి**

**– పాల్గొన్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు**






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 09**

వినూత్న ఆలోచనలను అమలు చేసే అవకాశం మీ చేతుల్లోనే ఉందని, అధికారులు , ప్రజాప్రతినిధులు సమన్వయంతో స్మార్ట్ వర్క్ చేయటం ద్వారా నియోజకవర్గాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. నియోజక వర్గాలు, జిల్లాల అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ల రూపకల్పనపై సోమవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవన్ నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, మేయర్ గంగాడ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పి-4, రాజధాని అమరావతి, పోలవరం, పరిశ్రమలు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం, నిధుల మళ్లింపు వలన గత ప్రభుత్వంలో స్తంభించిన కేంద్ర ప్రభుత్వ పథకాలను స్ట్రీమ్ లైన్ చేశామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్థానిక అంశాలు, వనరులు, స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గాలు కూడా సమగ్రంగా అభివృద్ధి చెందేలా దృష్టి సారిచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగానే ప్రజలను, ప్రజాప్రతినిధులను, ప్రైవేటు సంస్థలను, ఇతర ప్రముఖులను భాగస్వాములను చేస్తూ నియోజకవర్గాల అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్లు రూపొందించేలా దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. పరిపాలనలో సాంకేతికతకు పెద్దపీట వేసామన్నారు. స్మార్ట్ వర్క్ చేస్తూ నియోజకవర్గాలు, జిల్లాలు సమగ్రంగా అభివృద్ధి చెందేలా సమన్వయంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు 15శాతం వృద్ధిరేటు లక్ష్యంగా కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని ఈ నెలలో ప్రారంభిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా తీసుకెళ్తామని, తలసరి ఆదాయాన్ని ప్రతి ఏడాది సమీక్షిస్తూ జిల్లాల అభివృద్ధికి నిర్దేశాలు మారుస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సిపిఓ వెంకటేశ్వర్లు, ఏపీ లైవ్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్.రియాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యడ్లపాడులో వాహన తనిఖీలు

**ఐదు వాహనాలకు రూ.3వేల జరిమానా**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 09 :**

పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ట్రాఫిక్ నియమావళుల అమలు కోసం పోలీసులు ప్రత్యేకంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రయాణికులను అనధికారికంగా రవాణా చేస్తున్న ఐదు ట్రాన్స్‌పోర్టు వాహనాలను గుర్తించి, మోటారు వాహన చట్టం ప్రకారం ఆయా వాహనాలకు రూ.3వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ టి శివరామకృష్ణ మాట్లాడుతూ, ప్రయాణికుల ప్రాణాలను లెక్కచేయకుండా నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు ఇకపై మరింత కఠినంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారినీ వెంటనే శిక్షించాలి

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 09**

చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు, మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం ఆంధ్రుల రాజధాని అమరావతి, రాజధాని కోసం భూములు ఇచ్చినటువంటి మహిళలని వేశ్యాలని, సాక్షి టీవీ డిబేట్లో జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణం రాజులు బహిరంగంగా అమరావతి మహిళా రైతుల పైన నీచమైన పదజాలంతో యావత్తు మహిళ ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా మాట్లాడిన వీరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఇకపై మరెవరు ఈ విధమైనటువంటి వ్యాఖ్యలు చేయకుండా వీరిపై కఠినమైన చర్య తీసుకోవాల్సిందిగా వేటపాలెం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో (వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ) మల్లెం అంజమ్మ ,వడ్డెర మహిళలు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.




## స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ రెడీ









**చీరాల , పెన్ పవర్ ,జూన్ 9**

స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు నాయుడు. చీరాల ఆర్డిఓ కార్యాలయం నందు వర్చువల్‌గా పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మరియు అధికారులు నియోజక వర్గ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, సహజ వనరులపై దృష్టి.నియోజక వర్గాల అభివృద్ధిపై ఏపీ సర్కార్ స్పెషల్ పెట్టింది.

## ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే









**చీరాల, పెన్ పవర్, జూన్ 09**

చీరాల మండలం వాడరేవు నందు ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓడరేవు గ్రామానికి జలజీవన్ మిషన్ కింద కోటి 20 లక్షల రూపాయలని మంజూరు చేసినట్టు తెలియజేశారు, ప్రజలు లో వోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా ఏఈ తో మాట్లాడి సమస్యను త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ , వాడరేవు గ్రామ పార్టీ అధ్యక్షులు బందు గురవయ్య , గ్రామ నాయకులు పీక్కి నారాయణ , శీను , రామకృష్ణ, చిన్న, మరియు అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 9**

స్వర్ణాంధ్ర విజన్ 2047 పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో నియోజకవర్గంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## దొరికిన 7 లక్షల విలువ చేసే బంగారాన్ని పోలీసులకు అందజేసిన సిద్దార్ధ స్కూల్ విద్యార్థి

**విద్యార్థి నిజాయితీకి ఫిదా అయిన పోలీసులు**





**కందుకూరు పెన్ పవర్, జూన్ 9**

కందుకూరు పట్టణం లోని రైతు బజార్ ప్రాంతంలో షేక్ షోయబ్ అనే విద్యార్థికి 7 లక్షల విలువచేసే బంగారం వస్తువులు దొరికాయి. దొరికిన బంగారు బాక్స్ ను ఇంటికి తీసుకు వెళ్ళిన షోయబ్ వారి పెద్దలకు చూపించాడు. వెంటనే వారి పెద్దలు షోయబ్ ను తీసుకుని బంగారం దొరికిన చోటుకు వెళ్లారు. ఎవరైనా పోగొట్టుకున్న వాళ్ళు ఉంటారని కాసేపు వెతికారు. ఎవరు కనపడక పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి కందుకూరు సిఐ వెంకటేశ్వర రావు ను కలిసారు. జరిగిన విషయం చెప్పి ఆ బంగారం మొత్తాన్ని సీఐ కు అప్పజెప్పారు. పిల్లవాడు వారి కుటుంబం నిజాయితీకి సిఐతో సహా స్టేషన్లో ఉన్న పోలీస్ సిబ్బంది మొత్తం మెచ్చుకున్నారు. ఇటువంటి పిల్లవాడు అరుదుగా ఉంటారని షోయబ్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని సీఐ వెంకటేశ్వరరావు కొనియాడారు. విద్యార్థి షోయబ్ నిజాయితీ ని ఉన్నత అధికారులకు తెలిపి ప్రోత్సాహక బహుమతి ఏర్పాటు చేస్తానని సీఐ తెలిపారు. ఇటువంటి సమయాలలో ప్రజలు అందరూ షోయబ్ లాగ నిజాయితీ ఉండాలని కోరారు. షోయబ్ స్థానిక సిద్దార్థ స్కూలులో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. మక్కా మసీదు వద్ద వారి బాబాయ్ వాళ్ళ ఇంట్లో ఉంటున్నాడు.

## వేటపాలెం మండలంలోని దివ్యాంగ విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 09**

వేటపాలెం మండలంలోని 3 నుండి 18 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్న దివ్యాంగ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తామని. వేటపాలెం మండల భవిత కేంద్రం, ఐ ఈ ఆర్ టి. లు ఎస్. ధనలక్ష్మి, ఆర్. శ్రీధర్ తెలిపారు. మండలంలోని నాయన పల్లి గ్రామం లోని దివ్యాంగ విద్యార్థులను భవిత కేంద్రంలో చేర్పించేందుకు ఎన్రోల్మెంట్ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వేటపాలెం మండలంలో దివ్యాంగ విద్యార్థులు ఎక్కడ ఉన్న వెంటనే భవిత కేంద్రానికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు వారంలో ఒకరోజు ఫిజియోథెరపీ కూడా చేస్తున్నామని. ప్రభుత్వం భవిత కేంద్రాలలో విద్యార్థులు ఎక్కువమంది చేరేలా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేయిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ ఈ టి లు, ఎస్ ధనలక్ష్మి, ఆర్. శ్రీధర్, దివ్యాంగ విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.




# బేస్తవారిపేటలో ఆధార్ క్యాంపు

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 9:**

ఈ నెల 10 నుండి 13వ తేదీ వరకు వరకు బేస్తవారిపేట మండల పరిషత్ కార్యలయంలోని మీటింగ్ హాల్ నందు ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు బెస్తవారిపేట ఎంపీడీవో ఏ రంగనాయకులు తెలిపారు.కావున బేస్తవారిపేట మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రకాల ఆధార్ సేవలు పొందగలరని ఆయన పేర్కొన్నారు.

## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న .. కదిరి పార్థసారథి





**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 9**

పామూరు పట్టణంలో శ్రీ మదన వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు .సోమవారం కాపు(బలిజ) వారి ఉభయం సందర్భంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ- కరస్పాండెంట్ కదిరి పార్థసారథి గారు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత మదన వేణుగోపాల స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు పార్థసారధికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

**బుర్రా మధుసూదన్ యాదవ్**



**కందుకూరు పెన్ పవర్, జూన్ 9**

పొగాకు రైతుల సమస్యలు వినడానికి వారికి ధైర్యం చెప్పడానికి వారి తరఫున పోరాటం చేసి వారికి గిట్టుబాటు ధర ఇప్పించడానికి ప్రజా నాయకుడు రైతు బాంధవ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 11వ తేదీన ఉదయం 09:30 కు ప్రకాశం జిల్లా పొదిలికి రానున్నారు అని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. పొగాకు రైతులతో ముఖాముఖి చర్చించనున్నాను.కావున కందుకూరు నియోజకవర్గము నుండి భారీ సంఖ్యలో పాల్గొని జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కావున రైతులు మరియు వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ హాజరు కావాలని కోరారు.

## సీతారామయ్యకు అభినందనలు తెలిపిన ఆంజనేయులు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 9**

ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ కామేపల్లి సీతారామయ్యకి ప్రకాశం జిల్లా మాజీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తానికొండ ఆంజనేయులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా సీతారామయ్య విలువైన సేవలు అందించాలని కోరారు.



# యోగాతో మానసిక వత్తిడి దూరం

## ప్రతిరోజు 40 నిమిషాలు యోగా చేయండి - ఆరోగ్యంగా జీవించండి

## గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సూచన






**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 9**

మానసిక శారీరక వత్తిడులనుండి దూరంగా ఉండాలంటే మానవునికియోగా ఎంతో అవసరం అని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు యోగా చేయడం అవసరమని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ 40 నిమిషాలు యోగా చేయడం ద్వారా అందరూ ఆరోగ్యంగా జీవించవచ్చని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. యోగా వలన ఎన్నోప్రయోజనాలున్నాయన్నారు. సోమవారం రాచర్ల మండలం కేంద్రంలో యోగా పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన "యోగాంధ్ర ర్యాలీ" కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖపట్నం లోజరిగే జాతీయ యోగాదినోత్సవ వేడుకల్లో భారత ప్రదాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో వైజాగ్ లో ఒకేసారి 5 లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించటానికి శ్రీకారం చుట్టారని, యోగా అనేది ఒక సైన్స్ అని, యోగా ద్వారా ప్రతీ ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, తద్వారా మన రాష్ట్రం ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా ముందుకు వెళ్లాలన్నారు. యోగా అనాది కాలంనుంచి ఉందని , నాటి మానవులు యోగా చేయటం ద్వారా వారి జీవన ప్రమాణాన్ని పెంపొందించుకున్నారని, పేర్కొన్నారన్నారు. యోగాలో వివిధ ఆసనాలున్నాయని , ఆసనాలు వేయటం వలన మన లోని రుక్మతలు తొలగి మాసికంగా ,శారీరకంగా వత్తిడిలు తొలగి ఉల్లాసంగా ఉంటామన్నారు. యోగా , ప్రాణాయామం , వేధకాలం నుంచి ఉన్నాయన్నారు. అవి నేటి మానవునికి అవసరమయ్యాయని , అశోకరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి, సర్పంచ్ రాయలమ్మ, ఎంపీపీ ఖాసీం బి, మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి మండల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయండి - ఆరోగ్యంగా ఉండండి

## - తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

## పందలపాడు గ్రామంలో ఘనంగా జరిగిన యోగాంధ్ర అవగాహన ర్యాలీ






**కందుకూరు పెన్ పవర్, జూన్ 9**

పందలపాడు గ్రామంలోని ప్రజలు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యంగా , ఆహ్లాదకరంగా ఉంటారని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అన్నారు. భారతదేశంలో మునుపెన్నడు జరగని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ సారధ్యంలో విశాఖపట్నం నగరంలో జూన్ 21 న ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం పందలపాడు గ్రామంలో కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో యోగా పై అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం మోషే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం వలన ఆరోగ్యంగా , ఆనందంగా ఉంటారని అలాగే దీర్ఘకాలిక వ్యాధులున్న వారు కూడా యోగా చేయడం వలన కొంత ఉపశమనం కలుగుతుందని సూచించారు. విశాఖపట్నం నగరంలో 21 తేదీన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని 5 లక్షల మందితో చేపట్టబోతున్న యోగాంధ్ర కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని కావున ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మోషే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పందలపాడు గ్రామ సచివాలయం ఇంచార్జ్ సెక్రెటరీ చదలవాడ స్వప్న , తెలుగుదేశం పార్టీ నాయకులు కంజుల రామచంద్రా రెడ్డి , అంగన్వాడీ వర్కర్స్ రేపూరి శశికళ , తలారి పద్మ , ఆశ వర్కర్లు వర్ల రాణి , వర్ల గోవిందమ్మ , జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గౌడపేరు అరుణ కుమారి , గౌడపేరు సంగీతరావు , డ్వాక్రా మహిళలు , విద్యార్థులు , గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని ర్యాలీ

## ప్రజల్లో యోగాపై అవగాహన కల్పించిన అధికారులు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 9**

రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం చంద్రశేఖరపురం సచివాలయం నుండి ప్రధాన వీధులలో నిర్వహించిన ఈ ర్యాలీలో ఎంపీడీవో కె. వాణి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుండరీకాక్షరావు,గ్రామ సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ యోగా సాధన ద్వారా శరీరానికి మానసిక శాంతి కూడా లభిస్తుందని ప్రతిరోజు యోగాన్ని సాధన చేసే వారికి ఆత్మవిశ్వాసం పెరిగి ఆందోళన ఒత్తిడిలు తగ్గుతాయని అన్నారు యోగాసనాలు ప్రాణాయామం ధ్యానం వంటి యోగా పద్ధతులు మనసును స్థిరపరిచి ఏకగ్రతను పెంపొంది స్తాయని అన్నారు ప్రతి ఒక్కరూ యోగా సాధన తో మానసిక ఆరోగ్యమును కాపాడుకోవచ్చని తెలిపారు ప్రతిరోజు ఉదయం పూట సమయం కేటాయించి యోగ చేయాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించుటకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.




## వందే భారత్ రైలుపై రాళ్ల దాడిలో ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థుల అరెస్టు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 09**

తిరుపతి నుంచి హైదరాబాద్ వెళుతున్న వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు పై ముగ్గురు యువకులు రాళ్ల దాడి చేశారని వారిని అరెస్టు చేసి నెల్లూరు కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు నెల్లూరు రైల్వే డిఎస్పీ మురళీధర్ తెలిపారు. ఒంగోలు నగరంలోని రైల్వే స్టేషన్ రైల్వే రక్షక దళం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని ఒక ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్న ముగ్గురు యువకులు ఒంగోలు నగరంలో ఒక వైన్ షాపులో మద్యం బాటిల్స్ కొనుక్కొని ఆ ప్రాంతానికి వెళ్లి తాగి అక్కడ 5వతేదీ సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మద్యం మత్తులో ఈ రాళ్లు దాడి చేశారని ఈ దాడిలో సి5 సి8 బోగీల అద్దాలు పగలాయని అన్నారు. నిందితులను వందే భారత్ రైలు సి సి పుటేజీ, వైన్ షాపు ప్రాంతంలో సి సి ఫుటేజ్ ల ద్వారా నిందితులను కనుగొని వారిని ఆదివారం అదుపులోకి తీసుకొని నేరం జరిగిన ప్రాంతానికి తీసుకువెళ్లి విచారించగా నేరం అంగీకరించారని తెలిపారు. రైల్వే ఆస్తులకు ఎవరైనా భంగం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని డి.ఎస్పీ హెచ్చరించారు. ఎవరైనా రైల్వే ఆస్తులకు నష్టం కలిగించడానికి ప్రయత్నం చేస్తే కచ్చితంగా రైల్వే యాక్టు కింద కేసులు నమోదు చేసి నెల్లూరు కోర్టుకి సమర్పిస్తారని అందువల్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్పిఎఫ్ సిఐ కొండయ్య, జి ఆర్ పి ఇన్స్పెక్టర్ మౌలా షరీఫ్, ఎస్సై మధుసూదనరావు, రైల్వే, జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డ్స్ ప్రతిభా పురస్కారం

**- 2025కు పోకూరు సాయి సిద్దార్థ విద్యార్థి గడ్డం రాహుల్ బుద్ద ఎంపిక**



**కందుకూరు పెన్ పవర్, జూన్ 9**

జిల్లా లోని ఉప విద్యాశాఖాధికారులకు,మండల విద్యాశాఖాధికారు లకు, ప్రధానోపాధ్యాయు లకు పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష సంయుక్తం గా నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్ ప్రతిభా పురస్కారం -2025 కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు కస్తూరి దేవి గార్డెన్స్ (కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ దగ్గర) నిర్వహించిన అవార్డ్ కు గడ్డం రాహుల్ బుద్ధఎంపిక అయ్యారు. జిల్లాలోని 38 మండలాల నుండి ఎంపిక కాబడిన విద్యార్థులు మండలానికి 6 మంది విద్యార్థులు చొప్పున ఎంపిక అయ్యారు. జిల్లా లో పదవ తరగతి ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల లో మా అబ్బాయి ఎంపిక అవ్వడం చలసంతోషంగా ఉందని రాహుల్ బుద్ద తల్లిదండ్రులు గడ్డం వెంకటరావు నాగేంద్ర అభినందించారు.ఈ అవార్డ్ తో పాటు ఇరవై వేల రూపాయలు ప్రశంస పత్రం మెడల్ సంపాదించుకున్న రాహుల్ బుద్ధ నీ డాక్టర్ చెయ్యడం మా లక్ష్యం అని ఇలాంటి ప్రభుత్వ అధికారిక ప్రోత్సాహం మరువలేనిది అని కొనియాడారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం

**కావలి పెన్ పవర్ - జూన్ 9**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాల సందర్భంగా సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి యస్ హరీష్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాలలో భాగంగా సోమవారం చేవూరు గ్రామంలోని ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు సూర్యకాంతి ద్వారా విద్యుత్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఉద్యోగులు రక్తదానం చేస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో 54 మంది రక్తదానం చేశారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది రక్తం సేకరించారు.



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలి

### కావలి పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం



**కావలి పెన్ పవర్ - జూన్ 9**

రాజధాని మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన, అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని కావలి పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం కోరారు. సోమవారం కావలి డిఎస్పీ శ్రీధర్ ను కలిసి సాక్షి ఛానెల్, అలాగే జర్నలిస్ట్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాక్షి న్యూస్ ఛానల్ వేదికగా కే.ఎస్.ఆర్ లైవ్ షో లో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి మహిళల గౌరవమర్యాదలకు భంగం వాటిల్లేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి మానేజ్ మెంట్ వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. సాక్షి ఛానల్ లో రెచ్చగొట్టే విధంగా ట్రోల్స్ చేయడం, అమరావతిలోని ప్రజలే కాకుండా రాష్ట్రంలోని మహిళల మనోభావాలు దెబ్బతిన్నాయని, దీని వలన మహిళా లోకం అసహనానికి గురైనదని అన్నారు. అమరావతి రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయమై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళలు పాల్గొన్నారు.

## యోగ ఒక వెలుగు దాన్ని ఒక్కసారి వెలిగిస్తే మసకబారదు...

### ఎమ్మార్వో కృష్ణారెడ్డి... ఈవోపీఆర్డి భార్గవి వెల్లడి




**సీతారాంపురం పెన్ పవర్-జూన్ 9**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని తహసిల్దార్ కృష్ణారెడ్డి. పిఓపిఆర్డి భార్గవి ప్రారంభించారు.ప్రతిరోజూ యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారతారని తహశీల్దార్ క్రిష్ణా రెడ్డి,ఈవోపిఆర్డి భార్గవి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి వీలుగా స్థానిక బస్టాండ్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవోపిఆర్డి భార్గవి మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ నెల 21వ తేదీ యోగ దినోత్సవం సందర్భంగా మండలంలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ,ఏఎన్ఎంలు పొదుపు మహిళలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహోదరి జ్ఞాపకార్థం వస్త్రదానం అన్నదానం చేసిన ఐ.సాయి ప్రసాద్





**కావలి పెన్ పవర్ జూన్ 9**

కావలి పట్టణంలో న్యాయవాది వృత్తిలో ఉంటూ పేదలకు ఉచితంగా సేవలందిస్తూ, నిరంతరము పేద ప్రజల కోసం తపన పడే సహృదయం కలిగిన వ్యక్తి న్యాయవాది మరియు న్యాయ విజ్ఞాన సదస్సు న్యాయమూర్తుల ఆదేశాల ప్రకారం ప్రతి గిరిజనప్రాంతాలలో అవగాహన కలిగిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ఇసకల సాయి ప్రసాద్ వారి సహోదరి జ్ఞాపకార్థం సందర్భంగా కావలి రూరల్ మండల ప్రాంతాలలో పేద గిరిజన కుటుంబాలకి అన్నదానము, వస్త్రధానము చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మా సహోదరి పేరుమీద మెమొరీ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు బడి ఈడు పిల్లలను బడికి పంపించండని తెలిపారు. లోకదాలత్ మెంబర్ ఎం. మాలకొండ రెడ్డి మాట్లాడుతూ, పేదలకు అన్నదానం వస్త్రదానం చేయడం మంచి కార్యక్రమని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాయి కృష్ణ, సాయి కిషోర్, గిరిజనులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య









**కావలి పెన్ పవర్ జూన్ 9:**

నెల్లూరు లోని కస్తూరిదేవి గార్డెన్స్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కుల సాధించిన 250 మంది, ఇంటర్ లో అత్యుత్తమ మార్కుల సాధించిన 34 మంది మొత్తం 284 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు పురస్కారం, మెడల్, సర్టిఫికెట్లను అతిథులు ప్రదానం చేశారు. జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు మార్కులకు అందుకుంటున్న తొలి అవార్డులు ఇవి అని అన్నారు. సమాజంలోని అందరూ ఉన్నత స్థాయికి రావాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు అన్ని విధాలుగా రాణించాలని అన్నారు. మంత్రి నారా లోకేష్ విద్య రంగంలో ఎన్నో మార్పులు తీసుకువస్తున్నారన్నారు. ప్రజల కోసం శ్రమించే ప్రభుత్వం మనదని, అందరి మేలు కోసం 70 ఏళ్ల యువకుడు చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. ప్రజలంతా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ప్రతి విద్యార్థి ఈ దశలోనే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. రేపటి విజయం కోసం నేడు మార్గాలు వేసుకోవాలని, జీవితాన్ని మీరే ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. నేడు పడే కష్టం యాభై ఏళ్ల సుఖాన్ని తీసుకు వస్తుందన్నారు. ఓటమి నుంచి గెలుపును నేర్చుకోవాలని, పడినప్పుడే ఎదగడాన్ని నేర్చు కుంటేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. తల్లితండ్రులకు పేరు తీసుకు వచ్చినప్పుడే సమాజం విలువను ఇస్తుందన్నారు. కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే విజయం సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కార్తీక్, నగర మేయర్ స్రవంతి, డిఈవో తదితరులు పాల్గొన్నారు.

# అళహరి సుధాకర్ పై కల్పిత కధనాలు తగువు

## ఆధారాలు ఉంటే నిరూపించండి -జనసేన నేతలు మండిపాటు




**కావలి పెన్ పవర్ - జూన్ 9**

కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ పై కల్పిత కధనాలు తగువని ఆధారాలు ఉంటే నిరూపించాలని అటువంటి వారిపై లీగల్ నోటీసులు ఇచ్చేందుకు కూడా సిద్ధమని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్ హెచ్చరించారు. సోమవారం ఆయన జనసేన నేతలతో కలిసి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అళహరి సుధాకర్ పై పార్టీ ఆఫీస్ కోసం తీసుకున్న బిల్డింగ్ కు రెంట్ చెల్లించటం లేదని,అలానే పోలీసులను ట్రాన్స్ఫర్ లు చేయిస్తానని డబ్బులు వసూలు చేసినట్లు కావలి కి సంబంధం లేని ఎక్కడో ఒక పత్రిక లో అసత్య కధనాలు వ్రాయించి వాటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఇలాంటి వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఆఫీస్ బిల్డింగ్ ఓనర్ పోలీస్ రమేష్ ను అడిగితే చెప్తారని ప్రతి మూడు నెలలకు ఒకసారి ముందే రెంట్ చెల్లించి అగ్రిమెంట్ చేసుకుంటూ వేస్తున్నామని అది అబ్బద్ధం అయితే మీరు ఎవరైనా ఆయన చేత చెప్పించగలరా అని సవాల్ విసిరారు. అళహరి సుధాకర్ 2019 నుంచి ఇప్పటి దాకా తన సొంత నిధులతో పార్టీని నడుపుతున్నారని పార్టీ కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. కావలని ఎవరో వెనుక ఉండే బురద చెల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటి వల్ల ఒరిగేదేమీ లేదని తెలిపారు. అళహరి సుధాకర్ అంటే జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో ఆయన ఏంటో జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,అలానే మంత్రి నాదెండ్ల మనోహర్, పార్టీ కార్యాలయం పెద్దలకు తెలుసుని దీని వెనుక మీరు ఎన్ని కుయిక్తులు పన్నినా అళహరి సుధాకర్ నిజాయితీ ముందు పనికి రావని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఐ టి కో ఆర్డినేటర్ పసుపులేటి బాలు,అధికార ప్రతినిధి మన్నేపల్లి రుషికేశ్,పట్టణ జనరల్ సెక్రటరీ బెల్లంకొండ మస్తాన్ నియోజకవర్గ మత్స్యకార ప్రెసిడెంట్ రవి, సాదు శ్రీధర్, పవన్, రాజేంద్ర ప్రసాద్,మందా శ్రీను,మురళి, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల వేడుక



**నెల్లూరు పెన్ పవర్ ప్రతినిధి జూన్ 9**

నెల్లూరు కస్తూరిదేవి గార్డెన్స్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో ప్రారంభమైన షైనింగ్ స్టార్స్ - ప్రతిభా పురస్కారాల వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కార్తీక్, నగర మేయర్ స్రవంతి పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కుల సాధించిన 250 మంది, ఇంటర్లో 34 మంది మొత్తం 284 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు పురస్కారం, మెడల్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జిల్లా నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# దేశంలోని ఏ సీఎంకి రాని ఆలోచనలు ఎన్టీఆర్‌కు వచ్చాయి

### ఎన్టీఆర్ కుటుంబంలో మూడో తరం లీడర్ గా రాణిస్తున్న లోకేష్ బాబు. తెలంగాణలోనూ టీడీపీ-జనసేన -బీజేపీ కూటమి అధికారం చేపట్టడం ఖాయం. సర్వేపల్లి శాసనసభ్యులు.... సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.




**వెంకటాచలం (పెన్ పవర్) జూన్ 09**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సోమిరెడ్డి మాట్లాడుతూ......ఆస్ట్రేలియాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చి ఇక్కడి తెలుగు ప్రజలను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది.నందమూరి తారక రామారావు 302 సినిమాల్లో నటించారు...అందులో 270 సినిమాలు హిట్ అయ్యాయి. 94 సినిమాలు 300 రోజులు ఆడగా, 185 సినిమాలు 175 రోజులు ఆడాయి. 1962లో నెల్లూరులో మా కుటుంబ పెద్దలు శ్రీనివాసమహల్ థియేటర్ ను ప్రారంభించారు. ఆ థియేటర్ లో ఎన్టీఆర్ నటించిన వెంకటేశ్వర మహత్యం సినిమాను చూడటం ఇంకా గుర్తుంది..ఇంకా అనేక సూపర్ హిట్ సినిమాలు చూశాం. 1983 నుంచి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నాను. 1991లో దూబగుంట రోశమ్మ సారథ్యంలో మొదలైన సారా వ్యతిరేక ఉద్యమానికి అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ గా వ్యవహరించాను .ఉమ్మడి ఏపీలోని అన్ని జిల్లాల్లో సారా వేలం పాటలు నిర్వహించగా, ఒక్క నెల్లూరు మాత్రం జరగకుండా అడ్డుకున్నాం. అప్పట్లో ఎన్టీఆర్ ను కలిసి ఉద్యమం గురించి వివరించాం. మా ఆహ్వానం మేరకు నెల్లూరుకు వచ్చిన ఆయన సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ ఇచ్చిన ఆ హామీతో అప్రమత్తమైన అప్పటి కాంగ్రెస్ సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి రెండు నెలల్లోనే సారా నిషేధం అమలులోకి తెచ్చారు. 1994లో అధికారం చేపట్టగానే ఎన్టీఆర్ ఇచ్చిన మాట ప్రకారం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేశారు. రాష్ట్రం ఆదాయం కోల్పోతుందనే ఆందోళన ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడ్డారు. 2019 ఎన్నికల సందర్భంగా వైసీపీకి ఓట్లు వేస్తే మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి ఆ మద్యంతోనే వ్యాపారం చేశాడు. సిట్ విచారణలో రూ.3200 కోట్ల కుంభకోణం జరిగిందని తేలింది. అనధికారికంగా జరిగిన విక్రయాలను లెక్కిస్తే ఏపీ లిక్కర్ స్కాం రూ.10 వేల కోట్లకు పైగానే మద్యం స్కామ్ జరుగుతోందని నేను 2019 నుంచి ఏటా ప్రెస్ మీట్లు పెట్టి చెబుతూనే వచ్చాను..ఈ రోజు సిట్ విచారణలో అదే తేలింది. నటుడిగా సినిమాల్లో అలుపెరగకుండా పనిచేసిన ఎన్టీఆర్ అధికారం చేపట్టగానే పేదలకు పింఛన్ ఇవ్వాలని సంకల్పించారు. ఒక్క పింఛనే కాదు..మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, సింగిల్ విండో వ్యవస్థ, మండలాల ఏర్పాటు, రైతులకు హార్స్ పవర్ కరెంట్ రూ.50కే తదితర ఎన్నో పథకాలు, వ్యవస్థలను ఆవిష్కరించారు. తెలుగు గంగ ప్రాజెక్టుతో ఆ రోజుల్లోనే నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. ఈ రోజు కృష్ణా జలాలు కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు ప్రజలతో పాటు చెన్నైకి తాగునీరు ఇవ్వడం ఎన్టీఆర్ ఆలోచనలతోనే సాధ్యమైంది. దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలు ఎన్టీఆర్ కు వచ్చాయి. ఆ రోజుల్లో విమానంలో ప్రయాణిస్తుంటే పేదల ఇళ్లు శ్లాబులతో కనిపిస్తే అది ఏపీ అని ఒక కేంద్ర మంత్రి చెప్పారంటే ఎన్టీఆర్ చేపట్టిన పక్కా ఇళ్ల నిర్మాణం పుణ్యమే. రైతులకు 7 శాతం వడ్డీకే రుణాలు..సకాలంలో చెల్లిస్తే 5 శాతమే వడ్డీ వంటి పథకాలు అందించారు. ఎన్నో మంచి పనులు చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేసే అదృష్టం నాకు లభించింది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు మంత్రివర్గాల్లో మూడు సార్లు మంత్రిగా వ్యవహరించా, నారా లోకేష్ బాబుతోనూ కలిసి మంత్రిగా పనిచేశా..ఇప్పుడు వారితో కలిసి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నా యువగళం పాదయాత్రతో లోకేష్ రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టించి ఎన్టీఆర్ కుటుంబంలో మూడో తరం హీరోగా నిలిచారు తెలంగాణలోనూ టీడీపీ -జనసేన- బీజేపీ కూటమి ఘనవిజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయంఅన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాలు అందుకున్న విజయ క్రాంతి విద్యార్థులు




**పెన్ పవర్ చల్లపల్లి, జూన్ 9**

రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యాప్తికి చేస్తున్న కృషిలో భాగంగా నూతనంగా ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డులను విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సీఈసీలో అత్యధిక మార్కులు సాధించిన మట్ట శ్రీవల్లి, పొట్లూరి త్రివేణి, కాగిత భార్గవిలు మచిలీపట్నంలో కలెక్టర్ బాలాజీ గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్ తెలియజేశారు.

# మానసిక ,శారీరక వికాసానికి యోగ దోహదం

## యోగ పై అవగాహన కల్పించేందుకు కొమరోలు ర్యాలీ నిర్వహణ







**కొమరోలు పెన్ పవర్ జూన్ 9**

మానసిక వత్తిడులను తగ్గించుకునేందుకు, మానసిక శారీరక ఎదుగుదలకు యోగా ఎంతో దోహదపడుతుందని కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం కొమరోలు గ్రామ సచివాలయాల స్థాయిలో కొమరోలు పట్టణంలో ప్రజలకు యోగ పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంగా కొమరోలు లోని గ్రామ సచివాలయం వద్ద నుంచి ప్రభుత్వ హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయం కూడలి లో మానవహారంగా ఏర్పడి ప్రజలకు ర్యాలీపై అవగాహన కల్పించేందుకు నినాదాలు చేశారు. ఆ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య మాట్లాడుతూ యోగా వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రతినిత్యం కనీసం అరగంట పాటు ప్రతి ఒక్కరు యోగా చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మానసిక ఒత్తిడులను తగ్గించేందుకు ,యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. ఈ నెల 21వ తేదీ జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నంలో జాతీయస్థాయి యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. కావున ఆసక్తి గల వారు విశాఖపట్నంలో జరిగే జాతీయస్థాయి యోగా దినోత్సవం వేడుకలకు హాజరుకావాలని ఆయనకు కోరారు. అదేరోజు కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆట స్థలంలో మండల స్థాయి యోగా దినోత్సవ వేడుకలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన చెప్పారు .ఆ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 09**

సరైన ఆహారపు అలవాట్లు, మానసిక ఆరోగ్యం, శారీరక వ్యాయామం తో అనేక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని ప్రముఖ హోమియో వైద్యురాలు డాక్టర్ ఉమాదేవి సిద్దాబత్తున చెప్పారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, ఉమాస్ హోమియో క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని సుగాలీకాలనీలో సోమవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పిల్లల, మహిళల ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, చర్మ సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలకు 80 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేసి, వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ చెడిపోయిన జీవనశైలి, ఆహార పదార్థాల్లో కల్తీ, పెరుగుతున్న కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల చిన్నవయసులోనే తీవ్ర వ్యాధుల బారిన పడుతున్నారని వివరించారు. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా నిద్ర లేవడం, శారీరక శ్రమ చేయకపోవడం వంటి చెడు అలవాట్ల వల్ల శరీరం రోగాలకు నిలయంగా మారుతోందని తెలిపారు. శారీరకంగా చురుకుగా ఉండాలని, దినచర్యలో వ్యాయామం, ధ్యానం, యోగా లేదా మరేదైనా శారీరక శ్రమ తప్పక చేయాలని సూచించారు. హోమియో మందులు పనిచేసే విధానం, తీసుకొనే పద్దతి గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఇన్నర్‌వీల్ సభ్యులు డాక్టర్ ఉమాదేవి,పార్థసారధి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని, కార్యదర్శి నార్నే జయలక్ష్మి, సభ్యులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### మేకపోతుల శ్రీనివాసరెడ్డి



**మాచర్ల : జూన్ 09 సోమవారం ( పెన్ పవర్ న్యూస్)**

ఏపీ రాజధాని అమరావతి ప్రాంత మహిళలను కించపరిచేలా మాట్లాడిన సాక్షి టీవీ విశ్లేషకుడు కొమ్మినేని, పరారీలో ఉన్న కృష్ణారెడ్డి తోపాటు సాక్షి యాజమాన్యంపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రమంతా అమరావతిని దేవతల రాజధానిగా కొలుస్తున్న తరుణంలో ఉద్దేశపూర్వకంగా సాక్షి టీవీలో రాజధాని మహిళలను కించపరుస్తూ వేశ్యల రాజధాని అని వర్ణించటం దుర్మార్గమన్నారు. జరిగిన వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ సమాజాన్ని మేలు కొల్పాల్సిన మీడియాలో ఇలాంటి దుర్మార్గమైన విశ్లేషణలు చేస్తే ప్రజలు సహించరన్నారు. రాజకీయ విమర్శలు సహజమే కానీ స్త్రీ జాతిని అవమానపరిచేలా మాట్లాడిన వారిపై ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి జరిగిన తప్పు పై ఖండించాల్సింది పోయి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు దిగిన ప్రజలపై సంకరజాతికి చెందిన వాళ్లే ఇలా నిరసనలు చేపడతారంటూ మాట్లాడటంలో అర్థం లేదన్నారు. గత వైసిపి పాలనలో పార్టీ నాయకులంతా అదుపుతప్పి మాట్లాడి 11 సీట్లకు పరిమితమైన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఇంత జరిగినా మాజీ సీఎం వైయస్ జగన్ నోరు విప్పకపో వడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్ట పరిధిలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా తయారు చేయాలి

## నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్




**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 9**

నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా తయారు చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం అవనిగడ్డలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశం జరిగింది. ముందుగా ఈ మేరకు సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సులో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ అధికార యంత్రాంగంతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఏర్పాటు గురించి రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. నియోజకవర్గ స్థాయి ప్రణాళికలో ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్.అండ్.బీ, పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్, టూరిజం శాఖల ద్వారా ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రస్తుత ప్రతిపాదనలు, నూతన అంచనాలతో నివేదిక తయారు చేయాలని సూచించారు. 2047 వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు కృత నిశ్చయంతో భాగస్వాములు కావాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పది సూత్రాల ప్రణాళిక సమర్ధవంతంగా అమలు కావాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలు బాధ్యతగా పని చేయాలన్నారు. సీఎం చంద్రబాబు పది సూత్రాల అమలులో భాగంగా ప్రైమరి, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో 15 శాతం పురోగతి సాధించాలన్నారు. పీ4 ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేద్దామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే వేడుకలు, నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, నూతన అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపనలపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. సమావేశంలో ఆరు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇంజినీరింగ్ శాఖల డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిని సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా తీసుకెళ్లేందుకు ప్రతిష్టాత్మకంగా రూపొందించినను అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందిస్తారు. ఈ యూనిట్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, ప్రతీ మండలంలో నూతన సంకల్పంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడతాయి. ప్రజల అవసరాలను గుర్తించి, పథకాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఇది ఒక కేంద్ర బిందువుగా మారుతుంది.

**ముఖ్య లక్ష్యాలు:** గ్రామీణ –పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు. ఆరోగ్య సదుపాయాల మెరుగుదల విద్యా రంగ అభివృద్ధి. రైతులకు శాశ్వత సాగునీటి వనరులు మౌలిక సదుపాయాల కల్పన – రోడ్లు, నీరు, విద్యుత్ మహిళా శక్తికరణ, స్వయం సహాయక బృందాల బలోపేతం. ప్రజలతో నేరుగా జ్ఞాపకాల పరంగా పరిపాలన "ఈ యూనిట్ ద్వారా ప్రజల ఆకాంక్షల ఆధారంగా అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన దిశ ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక మాత్రమే కాదు %--% ఇది ప్రతి కుటుంబానికి అభివృద్ధిని చేరవేయాలన్న సంకల్పం." అనంతరం ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి





**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 9**

రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ జితేంద్ర కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ధాకాల పుల్లయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలు సక్రమంగా అమలు కావడం లేదని, కుటుంబాల్లో సగానికి పైగా అప్పుల్లో కూరుకుపోతున్నారని, దీంతో ప్రతి సంవత్సరం 16 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలాలు శ్రమించి దేశానికి ఆహార భద్రత కల్పించే రైతన్నలకు ఆహార భద్రత, ఆత్మగౌరవం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. రైతులకు, కౌలు రైతులకు 90 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బ్యాంకులలో పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల మేరకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాల, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని, రైతులందరికీ పంటల భీమా వర్తింపజేయాల, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు పూర్తి నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని, ఉపాధి పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూమి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి కేవీ రమణ, సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోషఫ్, మోక్షగుండం శాఖ కార్యదర్శి ఎంవీ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు:ఎస్సై జి.అనిల్ కుమార్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 09 :**



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై జి అనిల్ కుమార్ హెచ్చరించారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. చిలకలూరిపేట రూరల్ పరిధిలోని పలు గ్రామాలలో బహిరంగ బహిరంగ ప్రదేశాల్లో, ముఖ్యంగా రోడ్ల పక్కన, పంట పొలాలలో,దేవాలయాలు, విద్యాసంస్థల సమీపంలో మద్యం సేవించే వారిపై పోలీసులు నిఘా పెంచారు.మద్యం సేవించి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి. జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ప్రజలు సహకరించాలని, ఎక్కడైనా బహిరంగంగా మద్యం సేవిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని, మహిళలు, పిల్లలు బయట తిరగడానికి భయపడతారని, దీన్ని నివారించడానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై వివరించారు.ఈ హెచ్చరికను ప్రజలు సీరియస్‌గా తీసుకోవాలని, చట్టాన్ని అతిక్రమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు.